జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 30 | జనవరి | 2025 ◆ పేజీలు : 6

పీఎం కూసుమ్ పథకం లో సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు అనువైన భూములు గుర్తించాలి...

వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా తగిన చర్యలు చేపట్టాలి...

క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన మొక్కలను నాటాలి..

జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

## సంక్షేమ పథకాల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి...




2 లో...

- సగం కూడా పూర్తికాని 'ప్రసాద్' పనులు
- రాష్ట్రపతి ప్రారంభించి రెండేళ్లు పూర్తి
- పిల్లర్ల దశలోనే ఆగిపోయిన మిథిలా స్టేడియం శాశ్వత షెడ్డు
- పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు
- ప్రేక్షక పాత్రలో ఆలయ అధికారులు





2 లో..

# నవమి నాటికి కష్టమే..

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ఆలయ అభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ప్రసాద్ పథకం (తీర్థయాత్రల పునర్జీవనం, ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి పథకం) కింద సుమారు రూ. 60 కోట్లు కేటాయించిన విషయం విధితమే. సాక్షాత్తు రాష్ట్రపతి చేతుల మీదుగా సదరు పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి రెండేళ్లు పూర్తవుతున్న పనులు మాత్రం సగం కూడా పూర్తి కాకపోవడం విశేషం. ఇదిలా ఉండగా ఏడాదిలో పూర్తి చేయాల్సిన పనులను రెండేళ్లుగా సాగదీస్తున్న సంబంధిత శాఖ అధికారులతో పాటు భద్రాద్రి రామాలయ అధికారులు సైతం ప్రేక్షక పాత్ర వహిస్తుండడంతో రామభక్తులు ఆందోళన చెందుతున్నారు. ఆఖరికి మిథిలా స్టేడియంలో ప్రతి ఏడాది శ్రీరామనవమి సందర్భంగా జరిగే సీతారాముల కల్యాణాన్ని వీక్షించే భక్తుల సౌకర్యార్థం శాశ్వత ప్రాతిపదికన నిర్మించే షెడ్డు పనులు సైతం పిల్లర్ల దశలోనే ఆగిపోవడంతో ఏడాది నవమి నాటికి మిథిలా స్టేడియంలో శాశ్వత షెడ్డు కష్టమే అంటూ రామ భక్తులు నిరాశ చెందుతున్నారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన ప్రసాద్ పథకం (తీర్థయాత్రల పునర్జీవనం, ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి పథకం)పై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం...




## ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 29( ప్రజాజ్యోతి )*

గిరిజన బాలుర గురుకుల పాఠశాల వసతి గృహమును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారమును, ఇతర సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. మంచినీటి ట్యాపులు లీకేజ్ నీకు గమనించిన కలెక్టర్ స్వయంగా టాప్ ను బిగించారు.డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారి ని, విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న అన్నం పరిశీలించారు. వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం

మిగతా 2 లో...



## సెల్ టవర్ ఎక్కి యువకుడు హల్చల్

*రుద్రంపూర్, జనవరి 29 ప్రజాజ్యోతి:*

సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ లో యువకుడు టవర్ ఎక్కి హల్చల్ చేసిన ఘటన కొత్తగూడెంలో సంచలనంగా మారింది. ధన్బాద్ ప్రాంతానికి చెందిన కొమరెల్లి అరుణ్ అనే యువకుడు బుధవారం సాయంత్రం రుద్రంపూర్ మార్కెట్ ఏరియా లో ఉన్న టవర్ ని ఎక్కి సుమారు అరగంట పాటు దిగలేదు. సమాచారం తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సర్ది చెప్పడంతో టవర్ దిగాడు టవర్ ఎక్కేందుకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి : పీవో రాహుల్



*భద్రాచలం, జనవరి 29 ప్రజాజ్యోతి :*

ప్రభుత్వం ద్వారా ఐటీడీఏ ప్రవేశపెడుతున్న పథకాలను గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకుని స్వశక్తితో ఎదగాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నెలకొల్పిన శ్రీలక్ష్మి గణపతి మహిళ ట్రైబల్ లియాబిలిటీ గ్రూప్ న్యూట్రిషన్ మిక్స్ అండ్ డ్రైమిక్స్ యూనిట్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ నిరుద్యోగ గిరిజన యువతులు రూ.24లక్షల సబ్సిడీతో రూ.40లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన న్యూట్రి డ్రైమిక్స్ యూనిట్తో కలిసికట్టుగా మహిళలు ఉండి జీవనోపాధి

మిగతా 2 లో...

## మహిళలు స్వశక్తితో ఎదగాలి : పీవో రాహుల్

(మొదటి పేజీ తరువాయి...)

పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. యూనిట్ గురించి మహిళలను అడిగితెలుసుకుని ఆర్థికంగా ఎదగాలని, మరికొందరికి ఉపాధి కల్పించాలని సూచించారు. ప్రతి నిరుద్యోగ యువతులు ఇలా చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పుకుని ఆర్థికంగా ఎదగడమే ఐటీడీఏ ప్రధాన లక్ష్యమని పీవో గుర్తుచేశారు.

### యూనిట్ సభ్యులకు పీవో ఆర్థికసాయం....

డా. సూరప్ప ఫ్లయాష్ మేకింగ్ బ్రిక్స్ యూనిట్ తో సిమెంటు ఇటుకలు తయారుచేసి వాటి అమ్మకాల ద్వారా జీవనోపాధి పొందడమే కాకుండా మరో పదిమందికి ఉపాధి కల్పించడం పట్ల యూనిట్ సభ్యులకు రెండో విడతగా రూ.9లక్షల చెక్కును ఐటీడీఏ పీవో రాహుల్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యూనిట్తో మరికొంతమందికి ఉపాధి లభిస్తుందని, దీనిద్వారా ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని యూనిట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీవో డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, రామ్ కుమార్ , రామమ్మ, రాధమ్మ, క్రాంతి, ఆంజనేయులు, మానస, రాధమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

(మొదటి పేజీ తరువాయి...)



వండటానికి ముందే ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహంలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. వసతి గృహం మరియు పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లు మరియు వసతులు నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలు కలెక్టర్ వెంట పాఠశాల హెడ్మాస్టర్ బద్రు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నవమి నాటికి కష్టమే..





**భద్రాచలం, జనవరి 29 ప్రజాజ్యోతి :**

భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ఆలయ అభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రసాద్ పథకం (తీర్థయాత్రల పునర్జీవనం, ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి పథకం) కింద సుమారు రూ. 60 కోట్లు కేటాయించిన విషయం విధితమే. సాక్షాత్తు రాష్ట్రపతి చేతుల మీదుగా సదరు పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి రెండేళ్లు పూర్తవుతున్న పనులు మాత్రం సగం కూడా పూర్తి కాకపోవడం విశేషం. ఇదిలా ఉండగా ఏడాదిలో పూర్తి చేయాల్సిన పనులను రెండేళ్లుగా సాగదీస్తున్న సంబంధిత శాఖ అధికారులతో పాటు భద్రాద్రి రామాలయ అధికారులు సైతం ప్రేక్షక పాత్ర వహిస్తుండడంతో రామభక్తులు ఆందోళన చెందుతున్నారు. ఆఖరికి మిథిలా స్టేడియంలో ప్రతి ఏడాది శ్రీరామనవమి సందర్భంగా జరిగే సీతారాముల కల్యాణాన్ని వీక్షించే భక్తుల సౌకర్యార్థం శాశ్వత ప్రాతిపదికన నిర్మించే షెడ్డు పనులు సైతం పిల్లర్ల దశలోనే ఆగిపోవడంతో ఏడాది నవమి నాటికి మిథిలా స్టేడియంలో శాశ్వత షెడ్డు కష్టమే అంటూ రామ భక్తులు నిరాశ చెందుతున్నారు. వాస్తవానికి ప్రసాద్ పథకం కింద మంజూరైన నిధులతో భద్రాచలం, పర్ణశాల ఆలయాలలో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. ఇందులో రూ.22 కోట్లతో సివిల్ పనులు చేపడుతున్నామని పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు గతంలోనే తెలియజేశారు. అంతే కాక మౌలిక వసతులు, డిజిటల్ ప్రొజక్షన్ రూము కోసం రూ.8.94 కోట్లతో గ్రౌండ్–1 భవనం నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అలాగే వ్రత మండపం, గోదావరి నదీతీరంలో మహిళ భక్తులు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక షెడ్ల నిర్మాణం, అదే విధంగా భద్రాచలం పట్టణ ప్రారంభంలో, సారపాక వద్ద స్వాగత ద్వారాలు, భక్తుల సౌకర్యార్థం బ్యాటరీ వాహనాలు , భద్రాద్రి ప్రధాన ఆలయ ప్రాంగణం లోని నిత్యకల్యాణ మండపం, ఆంజనేయస్వామి ఆలయ మెట్ల వద్ద, పర్ణశాల ఆలయంలో ఫ్లోరింగ్ మార్పు, భద్రాద్రి ప్రధాన ఆలయ నిత్యకల్యాణ మండపం, ఆంజనేయస్వామి ఆలయం, మిథిలా స్టేడియం ఇతరత్రా చోట్ల మరికొన్ని అభివృద్ధి పనులను చేపట్టాల్సి ఉంది. ఇవే కాకుండా భద్రాద్రి ప్రధాన ఆలయంలో ప్రసాదం తయారీకి అధునాతన మిషన్లు సైతం ఏర్పాటు చేయాల్సి ఉంది.

### సగం కూడా పూర్తికాని పనులు

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ప్రసాద్ పథకం కింద చేపట్టిన పనులు గత రెండేళ్లుగా సాగుతూనే ఉన్నాయి. 2022 డిసెంబరు 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , గవర్నర్ తమిళసై, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు ఆయా అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేయగా, సదరు పనులకు 2023 జూన్ లో టెండర్లు పిలిచి గుత్తేందారులకు పనులను కేటాయించారు. ఒప్పందం చేసుకుని ఏడాదిన్నర పూర్తికావస్తున్న ఇంత వరకు సగం పనులు కూడా ప్రారంభించకపోవడం, ప్రారంభించిన పనులు కూడా వివిధ దశలో నిర్మాణం జరుగుతుండడం గమనార్హం. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదు అన్న చందంగా ప్రభుత్వం నిధులు కేటాయించిన అధికారులు గుత్తేదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### నిలిచిపోయిన శాశ్వత షెడ్డు పనులు

శిల్పాకళా శోభితమైన మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపంలో ప్రతి ఏడాది కన్నుల పండుగగా సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తుంటారు. ఈ వేడుకను ప్రత్యక్షంగా తిలకించేందుకు ప్రతి ఏడాది వేలాది మంది భక్తులు భద్రాద్రికి వస్తుంటారు. ప్రతి ఏడాది వేసవికాలంలో శ్రీరామ నవమి వేడుకలు జరుగుతుండగా ఎండ నుంచి ఉపశమనం కల్పించేందుకు కళ్యాణాన్ని తెలిపించే వేలాది మంది భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక పందిర్లను ఏర్పాటు చేస్తుంటారు. ప్రతి ఏడాది ఇలా తాత్కాలిక పందిర్లను ఏర్పాటు చేయడం ఆలయానికి భారంగా మారుతుండడంతో ప్రసాద్ పథకం (తీర్థయాత్రల పునర్జీవనం, ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి పథకం) కింద ఇందులో స్టేడియంలో శాశ్వత షెడ్డును ఏర్పాటు చేసేందుకు సుమారు రూ. 1.90 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించగా సదరు పనులు పిల్లర్ల దశలోనే ఆగిపోవడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తున్న విషయంగా చెప్పవచ్చు. వచ్చే మార్చిలో జరగబోయే శ్రీరామనవమి నాటికి శాశ్వత షెడ్డు నిర్మాణం అందుబాటులకు వచ్చే అవకాశం లేదని అధికారులు సైతం ఈ విషయంలో పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని రామభక్తులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారుల స్పందించి ఆలయంలో జరిగే అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తులు చేస్తున్నారు

# సంక్షేమ పథకాల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి..

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 29,( ప్రజాజ్యోతి )**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు , సంబంధిత అధికారులతో సంక్షేమ పథకాల అమలు, పీఎం కూసుమ్ పథకం, వేసవిలో నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు , ప్లాంటేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల దరఖాస్తుల ఆన్లైన్ లో ఇంకా నమోదు పూర్తికాని గ్రామాల దరఖాస్తులను రేపు ఉదయం లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చర్ల 23, దుమ్ముగూడెం 23, అశ్వాపురం 3, మణుగూరులో 7 బూర్గంపాడు లో 1 దరఖాస్తులు ఆన్లైన్ చేయవలసి ఉందని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో కొత్తగా వచ్చిన 3403 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పని దినాల కంటే ఎక్కువ ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 31 తారీకు లోపు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తప్పుగా బ్యాంక్ అకౌంట్ లో నమోదైనటువంటి 29 దరఖాస్తులను వెంటనే సరైన బ్యాంక్ అకౌంట్ నెంబర్లను నమోదు చేయాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభలు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఆ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా అర్హులకు



డిజిటల్ రేషన్ కార్డ్ మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పీఎం కూసుమ్ పథకం అమలులో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మండలంలో సబ్ స్టేషన్ వివరాలను తాసిల్దారులకు తెలియజేయడం ద్వారా వారు ఆ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలన్నారు, పీఎం కూసుమ్ పథకం క్రింద సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ స్థాపన చేయడం వలన 90 శాతం సబ్సిడీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. 3 కోట్ల పెట్టుబడిలో 90 శాతం రాయితీ వస్తుందని తెలిపారు. సోలార్ ప్లాంట్ నిర్వహణ ద్వారా సంవత్సరానికి 50 లక్షల ఆదాయం మహిళా సమాఖ్య కు వస్తుందని తెలిపారు. ఏపీవోలు ఆసక్తి గల మహిళా సమాఖ్య సంఘాలను గుర్తించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఒక సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ ప్లాంట్ స్థాపనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 150 ఎకరాల లక్ష్యం ఇచ్చిందని తెలిపారు. వేసవిలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పంచాయతీ అధికారులు గ్రామంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి లభ్యత, నీటి సరఫరా లో సమస్యలను గుర్తించి పది రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. గుత్తి కోయిల ఆవాసాలను, గిరిజన గూడెంలను ప్రత్యేకంగా గుర్తించడం ద్వారా వారికి త్రాగునీటి కొరత రాకుండా సోలార్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. హరితహారం లో నాటే మొక్కలు ప్లాంటేషన్ లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేటటువంటి మొక్కల ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్ప, ముష్టి గింజలు, తంగేడు, మునగ, సుబాబులు, సిస్సు ,టకొమో,మందారం తదితర మొక్కలను నాటడం ద్వారా గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్లాంటేషన్ లో ఎదిగిన మొక్కలను వెంటనే అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో నాటాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నాగలక్ష్మి , జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామిరెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,సెర్ప్ పిడి నీలేష్, అడిషనల్ డిఆర్డిఓ రవి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌ఏపి ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్మెంట్ పై శిక్షణ

*ఇల్లందు, జనవరి 29, ప్రజాజ్యోతి:*

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లోని వైసిఓఏ క్లబ్ లో బుధవారం ఎస్ఏపీ ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్మెంట్ పై ఈఆర్పి డిపార్ట్మెంట్ కార్పొరేట్ విభాగానికి చెందిన వారు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ మాన్యువల్ ఫైల్ డిస్పాచ్ నుంచి ఆన్లైన్ ఫైల్ డిస్పాచ్ కు త్వరలోనే మారుతున్నామని, ఈ మార్పులో భాగంగా మాన్యువల్ డిస్పాచ్ లో ఖర్చు అయ్యే చాలా సమయం, శ్రమను ఈ విధానం ద్వారా ఆదా చేయవచ్చని తెలిపారు. ఈ ఆర్పి డిపార్ట్మెంట్ కార్పొరేట్ నుంచి హరప్రసాద్ హాజరై వివిధ రకాల నోట్ ఫైల్స్, డాక్ ఫైల్స్, ఎఫ్ఎల్ మ్ వెబ్ అప్లికేషన్ లో ప్రాసెస్ విధానాన్ని వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం బొల్లం వెంకటేశ్వర్లు, కెఓసి పిఓ గోవింద రావు, డిజియం (పర్సనల్) జీవీ. మోహన్ రావు, మేనేజర్ ఐటి సుధాకర్, కార్పొరేట్ ఐటి అధికారులు కిరణ్ కుమార్, శంకర్, రమ్య, ఇతర విభాగ అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 20న ఛలో హైదరాబాద్

## ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి : సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు

*టేకులపల్లి, జనవరి 29,ప్రజాజ్యోతి :*

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 20న, 6 గ్యారంటీలు అమలు చెయ్యాలని, ఇందిరమ్మ ఇళ్లపై జరుగుతున్న అవకతవకలపై ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ టేకులపల్లి మండలం బద్దుతండాలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జనరల్ బాడీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ 420 వాగ్దానాలు చేసి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని వారు ఆరోపించారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీ పరిష్కరించిన చరిత్ర రేవంత్ రెడ్డీ ప్రభుత్వానికి లేదని వారు విమర్శించారు. అధికారంలోకి రావడం కోసం ఎన్నికల సమయంలో అధికారంలోకొస్తే 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన వారు సమస్యలు పరిష్కారం చేయలేదని వారు ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇప్పటివరకు సర్వేల పేరుతో గ్రామసభల పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బోగస్ ప్రకటనలు చేస్తున్నారు అని వారు విమర్శించారు. నిజమైన నీరుపేదలకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లలో ఉన్న వారికే అవకాశాలు వచ్చినయనీ తప్పితే నిజమైన అర్హులకు ఇండ్లు రాలేదని వారు ఆరోపించారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఇంతవరకూ 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని పోడు భూములకు హక్కు పత్రాలు గిరిజనులకు చట్టబద్ధ హక్కులు ఇవ్వాలని ఆరోపించారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్ట్ నీరును మొదటి ప్రాధాన్యత కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని మిగులు జలాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని వారు తెలిపారు. మహాలక్ష్మి పథకం, కౌలు రైతుల పథకం, గృహ జ్యోతి పథకం, విద్య భరోసా కార్డు, పెన్షన్, ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఒక్కటి కూడా అమలు చేయడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. 6 గ్యారంటీ లతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాసామిక హక్కు అని చెప్పి ప్రశ్నిస్తున్న ఎంతోమంది మేధావులని విప్లవకారులను పి.డి యాక్ట్, ఉపా కేసుల పేరుతో నిర్బంధిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యమై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, జె సీతారామయ్య, సారంగపాణి, ఎండి రాసుద్దీన్, డి ప్రసాదు, కల్తి వెంకటేశ్వర్లు, అర్జ్య, పొడుగు నరసింహారావు, ఆరెం నరేష్, పర్శిక రవి, మోకాళ్ళ రమేష్, మిడిదొడ్డి నాగేశ్వరరావు, ముసలి సతీష్, ఆదిలక్ష్మి, వంకుడోత్, సరోజ, వెంకటమ్మ, కల్తి రాములమ్మ, రాపర్తి లక్ష్మి, సూర్ణపాక నాగేశ్వరరావు, ఎట్టి నరసింహ రావు, జక్కుల రాంబాబు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు కేటీపీఎస్ సీఎల్ కు ఆహ్వానం

*కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 29 ప్రజా జ్యోతి :*

ఫిబ్రవరి నెలలో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలకు స్థానిక కేటీపీఎస్ 5 6 7 దశల చీఫ్ ఇంజనీర్లను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నిర్వాహకులు కలిసి బుధవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. యుగంధర్ రెడ్డి మాట్లా డుతూ వచ్చే నెలలో జరిగే తెలంగాణ స్టేట్ వెటర్న్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా జరగనున్నాయని తెలిపారు . ఈ కార్యక్రమానికి 5 6 దశల చీఫ్ ఇంజనీర్లు ఏం ప్రభాకర్ రావును ఇతర ఉన్నత అధికారులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ సావిత్రి, ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# పండ్ల వ్యాపారి గోపాలకృష్ణకు ఘన నివాళి అర్పించిన వర్తక వ్యాపారులు

*భద్రాచలం టౌన్, జనవరి 29 ప్రజాజ్యోతి :*

భద్రాచలం పట్టణంలోని పండ్ల వ్యాపారి, సిపిఎం సీనియర్ సభ్యులు, పండ్ల వర్తక సంఘం (సీఐటీయూ) భద్రాచలం పట్టణ వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ జి. గోపాలకృష్ణ మృతి పార్టీకి , కార్మికులకు తీరని లోటని సిపిఎం సీనియర్ నాయకులు జివిఎస్ శంకర్రావు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు అన్నారు. ముందుగా గోపాలకృష్ణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ గోపాలకృష్ణ భద్రాచలం పట్టణంలో పండ్ల వర్తక సంఘం (సిఐటియు) నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారని, సిపిఎం పార్టీ నవ తెలంగాణ శాఖకు కార్యదర్శిగా పనిచేశారని అన్నారు. ప్రజా సమస్యలపై పార్టీ ఇచ్చిన పిలుపులను జయప్రదం చేయడంలో గోపాలకృష్ణ చురుకుగా పాల్గొనే వారని అన్నారు. పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఫుట్పాత్ వ్యాపారస్తులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ వారికి అండగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమం లో సిఐటియు పట్టణ నాయకులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, సిపిఎం సీనియర్ నాయకులు బి బి జి తిలక్, మాజీ జెడ్పిటిసి జి ప్రభావతి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, సిఐటియు పట్టణ నాయకులు అజయ్ కుమార్, పండ్ల వర్తక సంఘం పట్టణ అధ్యక్షులు వేల్పూరి రాము , పండ్ల వర్తక సంఘం నాయకులు బాలకృష్ణ, వాసు ,బాలాజీ, మోత్కూరి కృష్ణ, వ్యాపారస్తులు అందరూ గోపాలకృష్ణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అందరూ అంతిమ యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పలు కుటుంబాలకు పరామర్శ : మడత





*ఇల్లందు, జనవరి 29, ప్రజాజ్యోతి:*

పట్టణంలో పలు కుటుంబాలను బుధవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. మున్సిపల్ 6వ వార్డు మాజీ కౌన్సిలర్ తోట లలిత శారదా భర్త తోట రమేష్, 4వ వార్డుకు చెందిన సంతోష్ లోద్, 17వ వార్డుకు చెందిన బాలసాని సుభాష్ గౌడ్ లు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏక్తా టీమ్ సభ్యులు మునాఫ్, ముత్యాల శ్రీనివాస్, కోటగిరి రాజేందర్, విక్కీ, గోపి, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్థులు



*టేకులపల్లి,జనవరి29,ప్రజాజ్యోతి :*



ప్రతిరోజు రాత్రి వేళలో ఇష్ట రాజ్యాంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుండగా .. ట్రాక్టర్ల మొతతో స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అంతేగాక ముర్రేడు వాగు నుంచి యదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తుండడంతో స్థానికుల అవసరాలకు ఇసుక లభించడం లేదు. దీంతో విసుగు చెందిన కిష్టారం, పాత లచ్చగూడెం గ్రామాల ప్రజలు మంగళవారం రాత్రి ఐదు ఇసుక లోడు తో వస్తున్న ట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో ఇసుక రవాణా దారులకు, స్థానికులకు మధ్య వాగ్వాదం జరిగింది. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను అటవీ అధికారులకు అప్పగించారు.

# ఖాజా గౌస్ కు ఘన సన్మానం

*ఇల్లందు, జనవరి 29, ప్రజాజ్యోతి:*

ఢిల్లీలో జరుగు అసెంబ్లీ ఎన్నికల కో అబ్జర్వర్ గా నియమితులైన ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి ఖాజా గౌస్ మోహినుద్దీన్ కు బుధవారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో స్థానికులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని ఖాజా గౌస్ తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఢిల్లీలో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ బాధవత్ సరోజ, నాయకుడు బాధవత్ రాంజీ, కోడూరి హరిగోపాల్ శర్మ, వీరాస్వామి, శేషు, నయీమ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధ పనులకు శంకుస్థాపనలు చేసిన పాయం

**గుండాల, జనవరి 29 ప్రజా జ్యోతి :**

పలు అభివృద్ధి పనులకు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. బుధవారం గుండాల మండలంలోని సాయన్నపల్లి గుండాల జగ్గయ్య గూడెం గ్రామాలలో సిసి రోడ్లకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు గాను ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన కోటి 30 లక్షల సిసి రోడ్ల గాను సాయనపల్లి వెంకటాపురం గుండాల జగ్గయ్య గూడెం గ్రామాలలో సిసి రోడ్లను ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గుండాల తహసీల్దార్ ఇమ్మానుయేల్ ఎంపీడీవో సత్యనారాయణ పి ఆర్ డి ఈ రామనాథం ఏ ఈ వంశీ తదితరులు పాల్గొన్నారు.





## జీతాలు ఇప్పించండి సారూ...

### ఎంపీడీవోకు ఉపాధి హామి జేఏసీ వినతిపత్రం



**దమ్మపేట, జనవరి29 ప్రజాజ్యోతి :**

రేయింబవళ్ళూ తమతో చాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వం మూడు నెలల జీతాలను ఇవ్వకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఉపాధి హామీ జేఏసీ నాయకులు విచారం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారికి తమ సమస్యలపై ఉపాధి హామి జేఏసీ ఆధ్వర్యంలో తమ సమస్యల తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ , ఏపీవో వేముల సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు కై రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు గత మూడు నెలలుగా జీతాలు లేక కలత చెందుతున్నారని, అప్పులు చేసి తమ ఉద్యోగ బాధ్యతలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ ల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి తమ న్యాయమైన సమస్యను తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ సీవో పట్నాయక్, టీఏ రాఘవ,ఫీల్డ్ అసిస్టెంట్ లు దారా రవి, గొల్లపల్లి వెంకటేశ్వరరావు తధితరులు పాల్గొన్నారు.

## పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల

**దమ్మపేట, జనవరి29 ప్రజాజ్యోతి :**



భారతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ పత్రికా సంస్థలలకు, దానిలో విధులు నిర్వహిస్తున్న పాత్రికేయులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికలకు విశిష్టమైన స్థా నం ఉన్నదని తెలిపారు. ప్రజలకు విలువైన సమాచారాన్ని అందించడమే కాక సమాజానికి మార్గనిర్దేశనం చేయడంలో వార్తా పత్రికలు కీలక భూమిక పోషిస్తున్నాయని మంత్రి పత్రికల పనితీరును ప్రశంసించారు.

## నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి

### బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు

**దమ్మపేట, జనవరి29 ప్రజాజ్యోతి :**

అమలుకాని హామిలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరగనున్న నిరసన కార్యక్రమానికి మండల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న హాజరై విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి దొడ్డా రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై స్థానిక మండల పరిషత్ కార్యాలయం లోని మహాత్ముని విగ్రహానికి నివాళులు అర్పించి, వినతిపత్రాన్ని ఇవ్వనున్నట్టు రమేష్ తెలిపారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, జనవరి 29 ప్రజాజ్యోతి :**

శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## టీఎస్ టిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**టేకులపల్లి, జనవరి29,ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలంలో నూతన టీఎస్ టిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నిక టీఎస్ టిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా అజ్మీర వెంకట్రావు, మండల అధ్యక్షుడిగా గుగులోత్ శంకర్, మండల ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ సురేష్, కోశాధికారిగా భూక్య బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులుగా స్వామి, రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టేకులపల్లి మండలం నుండి జిల్లా కార్యదర్శిగా సపావత్ సురేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా గంగావత్ రవిలను నియమింపబడ్డారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోత్ శివ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వీరు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్, రాష్ట్ర గౌరవ సలహాదారు ఎల్.వి.బి.ఎం రత్నాకర్, రాష్ట్ర కోశాధికారి బానోత్ శ్యామలాల్ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్య మంగ్యా నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి సభావత్ బాలకృష్ణ చౌహాన్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ పాపాలాల నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య బాబూలాల్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు హలవత్ వీరభద్ర నాయక్, జిల్లా నాయకులు బుటాసింగ్ నాయక్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బాలు నాయక్, సురేష్ నాయక్, ప్రసాద్ నాయక్, సందీప్ నాయక్, స్వామి నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



**టేకులపల్లి,జనవరి29, ప్రజాజ్యోతి :**

విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఆమె వసతి గృహంలో పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి హాస్టల్ వార్డెన్కు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుకోసం వచ్చి ఇక్కడ ఉంటున్న మీరు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి కళాశాలకు, హాస్టల్కు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రవికుమార్, ఏపీఓ శ్రీనివాస్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## వేల గొంతులు లక్ష డప్పుకుల సభ విజయవంతం చేయండి

**కొత్తగూడెం జనవరి 29 ప్రజా జ్యోతి:**



ఎస్సీ వర్గీకరనే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్ లో నిర్వహిస్తున్నలక్ష డప్పులు-వెయ్యిల గొంతుల సభను విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు కోరారు. బుధవారం కొత్తగూడెం టౌన్ ట్రా న్సిస్ గెస్ట్ హౌస్ లో కొత్తగూడెం నియోజకవర్గం సాయి సమావేశంలో జిల్లా అధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు నిర్వహించారు. వారు మాట్లాడుతూ...ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునందుకుని, గూడేల నుంచి కదిలే ప్రతి ఒక్కరు డప్పు చేతబట్టి కదలాలన్నారు. మాదిగ జాతి బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి లక్ష డప్పులు-వెయ్యిల గొంతుల కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి గుణ సురేష్, ట్రెజరర్ సంపత్, జిల్లా నాయకులు దాట్ల రవీందర్ ,ఇల్లందుల దుర్గయ్య, సాక్షి శేఖర్, ప్రతాప్ ,రాజ్ కుమార్ , మొగిలిపాక మురళి , గుర్రం సురేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి పై అవగాహన సమావేశాలు

**టేకులపల్లి,జనవరి 29,ప్రజాజ్యోతి :**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో బుధవారం జిల్లా క్షయ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ నాయక్ సందర్శించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు జరుగుతున్న తీరుపై సిబ్బందితో సమావేశమయ్యారు. నేటి నుండి( జనవరి 30వ) నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు 15 రోజులు పాటు లెప్రసీ వ్యాధిపై ప్రతి గ్రామంలో ప్రజలతో పాఠశాలల్లో విద్యార్థులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కుష్టు వ్యాధిపై అవగాహన సమావేశాలు నిర్వహించి అనుమానితుల్ని గుర్తించడం కోసం సర్వే చేయాలని ఆదేశించారు. అలాగే క్షయ వ్యాధి అనుమానితుల్ని గుర్తించడం కోసం జరుగుతున్న నిక్షయ్ షివిర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని క్షయ వ్యాధి అంతానికి ప్రజల్లో నిత్యం అవగాహన కల్పించడం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఫిబ్రవరి 10వ తారీఖున జరిగే జాతీయ నలి పురుగుల నివారణ కార్యక్రమం లో 2 సంవత్సరాల నుండి 19 సంవత్సరాలు లోపు వయసున్న పిల్లలందరికీ విధి గా నులిపురుగు నివారణ ట్యాబ్లెట్ లు మింగించాలని ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం తడికలపూడిలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నాగభూషణం, వజ్జా పార్వతి ,ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జా విజయ , కౌసల్య సింగ్ , పోరండ్ల శ్రీనివాస్, నాగబండి వెంకటేశ్వర్లు , ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలి

### ఎక్సైజ్ కార్యాలయంలో మహాజన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

**భద్రాచలం టౌన్, జనవరి 29 ప్రజాజ్యోతి :**

భద్రాచలంలో మద్యం సిండికేట్ వ్యాపారులు మద్యం బెల్ట్ షాపులను ప్రతి గల్లీలో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని మహాజన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గద్దం సుధాకర్ రావు యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చింత నాగ ముత్యం ల ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం వారు లైసెన్స్ గిరిజనులకు మద్యం వ్యాపారం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని చేసే ప్రక్రియను కొందరు స్వార్థంతో ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి లైసెన్సును అపహాస్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. పిసా చట్టం ప్రకారం గ్రామ సభ ద్వారా గిరిజనులు మద్యం వ్యాపారం కొనసాగించాలని కానీ



దానికి విరుద్ధంగా పిసా సభ పెట్టకుండా తీర్మానం జరగకుండా మద్యం బినామీలు రాజ్యమేలుతున్నారని వారు మండిపడ్డారు. లైసెన్స్ పొందిన గిరిజనులు మద్యం వ్యాపారం నిర్వహించట్లేదని గిరిజనేతర అగ్రవర్ణాల ఆధిపత్య కులాల వారు మద్యం వ్యాపారాన్ని యదేచ్ఛగా చట్టాలు లేనట్లుగా వ్యవహరిస్తూ సిండికేట్ గా ఏర్పడి లక్షల కోట్ల రూపాయలు ఏజెన్సీ ప్రజల దగ్గర దండుకుంటున్నారని వారు ఆరోపించారు. పేద మధ్యతరగతి కుటుంబాల యువకులు మద్యానికి బానిసై రోడ్లమీద తాగి పడిపోతున్నారని బాధ్యత మరచి మద్యానికి బానిస అవుతున్నారని వారు అన్నారు. ఈ మధ్య సిండికేట్ల వలన అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని, అంతే కాకుండా అనేక గ్యాంగ్ లు నేరాలు-ఘోరాలకు భద్రాచలం అడ్డాగా మారటం బాధాకరమని దీనికి కారణం సిండికేట్ వ్యవహార శైలి అని వారు పేర్కొన్నారు. పిసా చట్టాన్ని తమ జాగిర్ల వాడుకుంటున్న గిరిజనేతర అగ్రవర్ణ లైసెన్స్ ఇతర వారిపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ చట్టాన్ని నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎక్సైజ్ అధికారులు ఈ సిండికేట్ మద్యం వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో దశల వారి ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కరపాటి మురళి, మొరంపల్లి ముత్యాలరావు, మోతుకూరి సురేష్, ఇశ్రం రమేష్ బాబు, కొక్కరపాటి రామకృష్ణ, ఆదివాసీ నాయకులు కాటిబోయిన మధు, కంగాల రవి, గుండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన

**బూర్గంపహాడ్,జనవరి29 ప్రజా జ్యోతి :**

మారుమూల గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరాంపూర్ ఎస్టీ కాలనీకి వెళ్లడానికి నిర్మాణం చేపట్టవలసిన రహదారిని ఫారెస్ట్ అధికారులు , పంచాయతీ అధికారులతో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఎస్టీ కాలనీలో 67 కుటుంబాలు 270 మంది నివసించే గిరిజనులకు రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చినందున పరిశీలించడం జరిగిందని, ఆ గ్రామానికి వెళ్లాలంటే తప్పనిసరిగా అడవి ప్రాంతం గుండా వెళ్లవలసి వస్తున్నందున ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి అనుమతి తప్పనిసరి అని, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ రావడం వలన రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోతున్నామని, ఫారెస్ట్ వారి క్లియరెన్స్ కొరకు 2.37 కిలోమీటర్లు రోడ్డు కొరకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ఆ



గ్రామంలో సోలార్ విద్యుత్ తో మంచినీటి సరఫరా జరుగుతున్నదని, మంచినీటి సౌకర్యం కొరకు ట్యాంకుల నిర్మాణం జరుగుతున్నందున అవి పూర్తి కాగానే సోలార్ తో కనెక్షన్ ఇప్పించి మంచినీటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. రోడ్డు సౌకర్యం కాగానే తప్పకుండా గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎఫ్ డి ఓ మసూద్, తహశీల్దార్ ముజాహిద్, ఎంపీఓ సునీల్, ఎఫ్ ఆర్ ఓ రమేష్, జిపిఈఓ మహేష్ పాల్గొన్నారు.

# జంతు సంరక్షణ పై అవగాహన కార్యక్రమం



**బూర్గంపహాడ్,జనవరి29 ప్రజా జ్యోతి :**

పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, ఆధ్వర్యంలో జంతు సంరక్షణ పక్షోత్సవాలలో భాగంగా సారపాక నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జంతు సంరక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జంతువుల పట్ల దయా కరుణ కలిగి ఉండాలని పెంపుడు జంతువులకు సరైన సమయంలో టీకాలు వైద్యము అందించాలని, వీధి పశువులు వీధి కుక్కల పట్ల ప్రేమతో మెలగాలని జంతువులను వేటిని కూడా హింసించరాదని అని అన్నారు. ఈ ప్రపంచం జంతువులకు కూడా నివాసమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించడం జరిగింది. అనంతరం ప్రజలను మేల్కొల్పుటకై జంతు సంరక్షణ పై అవగాహన గురించి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దూద, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, సహాయ సంచాలకులు డాక్టర్ సత్యప్రసాద్, సారపాక ప్రాథమిక పశు వైద్య కేంద్రం పశువైద్యులు డాక్టర్ బాలకృష్ణ, మొరంపల్లి బంజర పశు వైద్యులు డాక్టర్ రాజేందర్, ఎస్ పి సి ఎ సభ్యులు ఉదయ్ కుమార్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# శివలింగ విగ్రహ ప్రతిష్ఠ నిర్మాణ పనులను పర్యవేక్షించిన కొత్వాల

**పాల్వంచ, జనవారి 29 ప్రజా జ్యోతి :**

పాల్వంచ మండల పరిధిలోని జగన్నదపురంలోని ప్రసిద్ధి చెందిన కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మ గుడి) ప్రాంగణం లో నూతనంగా నిర్మిస్తున్న ఆలయం మందు శివలింగం జీవ ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవములను ఫిబ్రవరి 10వ తేదీన జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. బుధవారం పెద్దమ్మ తల్లిని కోత్వాల దర్శించుకుని అనంతరం నిర్మాణంలో ఉన్న శివాలయం, కళ్యాణ మండపం, అన్నదాన సత్రం, గోషాల, కోనేరు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠ పనులను దేవాలయం కార్యనిర్వహణ అధికారి రజనీ కుమారిని అడిగి తెలుసుకున్నారు.

**శివలింగ ప్రతిష్ఠ హాజరై శివుని, పెదమ్మతల్లి ఆశీస్సులు పొందండి – కొత్వాల**

ఫిబ్రవరి 10వ తేదీన పెద్దమ్మ తల్లి గుడి ప్రాంగణంలో జరిగే ప్రతిష్ఠ , అభివృద్ధి కార్యక్రమాలలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పెద్దమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈఓ రజనీ కుమారి, కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, బాదర్ల జోషి, మాలోత్ నందా నాయక్, సందు ప్రభాకర్, కాపా శ్రీను, బాణోత్ బాలాజీ, కుమార్, వెంకటరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల మహాసభకు తరలిరండి

### రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పిలుపు




**టేకులపల్లి, జనవరి 29,ప్రజాజ్యోతి :**

ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధ రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం టేకులపల్లి మండలంలోని సింగరేణి కేఓసి, హైటెక్ కాలనీలో కాంట్రాక్ట్, కార్మికుల సమావేశం టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన సంగం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. కార్మికులు దుమ్ములో ధూళిలో పనిచేస్తున్న గాని నామమాత్రపు వేతనాలతో పని చేయించుకుంటున్నారని వారుఆరోపించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 నెలలు గడిచిన జీతాలు పెంచకపోవడం బాధాకరమని అన్నారు. ఈ నెల 31న పోరాటాల పురిటి గడ్డ ఇల్లందులో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర రెండవ మహాసభ ఎల్లన్న భవనంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, టియుసిఐ టేకులపల్లి మండలం ఏరియా నాయకులు షఫీ, సైదులు రవి మంగ్య, శివయ్య రామారావు బాలు వీసం నరేష్ బాబు, నాగమణి ఎర్రమ్మ, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో గుడ్లగూబ దర్శనం

### అదృష్టంగా భావిస్తూ కళాసి బస్తీ ప్రజలు

**ఇల్లెందు, జనవరి 29, ప్రజాజ్యోతి:**



సాధారణంగా గుడ్లగూబ చెట్లపై మాత్రమే వాలుతుంది. దాని శబ్దంతో మా త్రమే ప్రజలు గుడ్లగూబగా చెప్పుకుంటుంటారు. లక్ష్మీదేవి వాహనంగా గుడ్ల గూబను ఆరాధిస్తుంటారు. అలాంటిది 840 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పౌష అమావాస్య రోజు న పట్టణంలోని కళాసి బస్తి శుభోదయం స్కూల్ సమీపంలో బుధవారం రాత్రి గుడ్ల గూబ భూమిపై వాలింది. సుమారు గంటన్నర నుంచి కదలకుండా అక్కడే ఉండిపోయింది. గమనించిన స్థానికులు గుడ్లగూబని చూసి ఆశ్చర్యపోయారు. అంతేకాదు లక్ష్మీదేవి అమ్మవారి వా హనంగా గుడ్లగూబను దర్శించుకుంటూ బస్తీ వాసుల అదృష్టంగా భావిస్తున్నారు. గుడ్లగూబను చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు.

# ముత్యలమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పణ

**పాల్వంచ, జనవారి 29 ప్రజా జ్యోతి :**



పాల్వంచ పట్టణంలోని గాంధీ నగర్ ఐదవ వార్డ్ లో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయం లో అమ్మవారికి కేశపురం జగన్నాధపురం గ్రామం మధ్యలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం పెద్దమ్మ తల్లి గుడి ఆలయం కమిటీ సభ్యులు బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. పెద్దమ్మ గుడి డైరెక్టర్లలు ఎస్ పవీ ఆర్ కె ఆచార్యులు పెద్దమ్మతల్లి ప్రధాన అర్చకులు రమేష్ అయ్యగారు, పురోహితులు ఇంజమూరి మురళి ,విశ్వ హిందు జిల్లా అధ్యక్షుడు చిలుకూరి నాగేశ్వరరావు, పండు కృష్ణార్జున రావు ఎం. రంగమ్మ ,ఎస్ రమాదేవి, ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు గుడి పూజారి భాస్కర్ దాస్, ఆలయ ధర్మకర్త గంగాపూర్ నాగేశ్వరావు, కొత్తపల్లి సోమయ్య ,కేసు పాక వెంకటేశ్వర్లు, రాంబాయమ్మ, లక్షి అరుణ, భద్రమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న 8 మంది అరెస్ట్

## 5100 నగదు తో పాటు మూడు మోటార్ సైకిల్ స్వాధీనం

*జూలూరుపాడు, జనవరి 29, ప్రజాజ్యోతి :*

జూలూరుపాడు మండల పరిధిలోని అన్నారపాడు గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి తన సిబ్బందితో కలిసి వెళ్లి పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి వారి వద్ద నుండి 5100 రూపాయల నగదు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మంది గుగులోత్ భాస్కర్ , బాదావత్ బాలాజీ , బానోత్ వీరు , గుగులో తు గోపాల్ , లావుడియా కిషన్, బాదావత్ బిక్షం, బాదావత్ నవీన్, బాధావత్ పటేల్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ రవి హెచ్చరించారు. ఎవరైనా ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

# సరదాగా మొదలై వ్యసనంగా మారుతుంది

## యువత మంచిగా ఆలోచిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది మత్తు పదార్థాలపై అవగాహన అవసరం...

### మధు మోహన్ రెడ్డి డి.ఎస్.పి టీజీ నాబ్




*అశ్వారావుపేట, జనవరి 29, ప్రజాజ్యోతి:*

మత్తు పదార్థాలు అలవాటు యువతకు సరదాగా మొదలై వ్యసనంగా మారి భవిష్యత్తును నాశనం చేస్తుందని, అందువలన విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని యాంటీ నార్కోటిక్ బ్యూరో ఖమ్మం డిఎస్పి మధు మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వాడుక వల్ల సమాజంలో వచ్చే దుష్ప్రయోజనాలు, వ్యక్తిగత ఆరోగ్య సమస్యలు గురించి స్థానిక పోలీసుల సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మత్తు పదార్థాల పట్ల ఆకర్షితులవకుండా చదువుపై దృష్టి పెట్టాలని ,యువత దేశానికి పట్టుకొమ్మలాంటి వారని వారు మంచి ఆలోచనలు కలిగి ఉంటే తద్వారా సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే అలవాటు మాన్పించడం చాలా కష్టమని ఆ వ్యక్తి మత్తులో ఏం చేస్తాడో తనకే తెలియని స్థితికి దిగజారుతాడన్నారు. సమాజం ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని, విద్యార్థులు తమ పరిసర ప్రాంతంలో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అనుమానం వచ్చిన, విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులు సమాచారం అందించాలని డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిజి నాబ్ ఇన్స్పెక్టర్ విజయ్ రామ్ కుమార్, అశ్వారావుపేట సీఐ కరుణాకర్, ఎస్సై యయాతి రాజు, పలువురు పోలీస్ సిబ్బంది, వ్యవసాయ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎకో పార్క్ ఏర్పాటు చేయండి

## చీఫ్ కన్జర్వేటర్ దోబ్రియల్ ను కలిసిన ఎమ్మెల్యే జారె




*అశ్వారావుపేట, జనవరి 29, ప్రజాజ్యోతి:*

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట మున్సిపాలిటీగా ఏర్పడినందున సెంట్రల్ ఏకోపార్కును ఏర్పాటు చేయాలని హైదరాబాదులోని అరణ్య భవన్ లో ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ దోబ్రియల్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర అటవీ అధికారికి సెంట్రల్ ఏకో పార్క్ మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన అశ్వారావుపేటకు అవసరమని అందుకు కావలసిన నిధులు కేటాయించాలని కోరారు.

# సంక్షేమ పథకాల ఎన్నికల హామీలు నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*పాల్వంచ, జనవరి 29, ప్రజాజ్యోతి :*



గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేరుస్తూ సంక్షేమ పథకాలను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈటీవల చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, రేషన్ కార్డు పంపిణీ,ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను పంపిణీ చేస్తున్నందుకు కృతజ్ఞతగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. పాల్వంచ మండలం పరిధిలోని తొగ్గూడెం గ్రామంలో అక్కడ గిరిజనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రైతు భరోసా కింద మొదటి విడతగా రూ.6000, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 6000 రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ అయిందన్నారు. గతంలో రైతులు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ పంపిణీ చేశారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రజలందరూ మద్దతుగా ఉండాలని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీసర రామ్మూర్తి, భూక్య గిరిప్రసాద్, కొండం పుల్లయ్య, బాదర్ల జోషి, మాలోత్ నంద నాయక్, చౌగాని అప్పారావు, బాలాజీ, వెంకట్రెడ్డి కుమార్, బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలి





## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ఎమ్మెల్యే కూనంనేని లక్ష్యం

## మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ నాయకుల బృందం పర్యటన

*పాల్వంచ రూరల్, జనవరి 29 ప్రజాజ్యోతి :*

మండలం లోని కెపి జగన్నాధపురం, నాగారం కాలనీ, రంగాపురం, నాగారం, నారాయణరావుపేట, సంగం గట్టు గ్రామాలలో బుధవారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె. సాబీర్ పాషా నేతృత్వంలో నాయకుల బృందం పర్యటించి పార్టీ ముఖ్య కార్యకర్తలతో, గ్రామాల ప్రజలతో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్ 2025లో వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజల చిరకాల కోరికలైన కొవ్వూరు రైల్వే లైన్, మైనింగ్ యూనివర్సిటీ, ఎరువుల కర్మాగారం ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి భారత వ్యవసాయ రంగాన్ని నిలువునా కుదేలు చేయుటకు, బడా పారిశ్రామిక వేత్తలకు ప్రజల భూములను, ఆస్తులను అప్పనంగా దోచి పెట్టేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని అందులో భాగంగానే రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తెచ్చిందని ఆ చట్టాలు రద్దు చేయాలని భారతదేశంలో కనీవినీ ఎరుగని రీతిలో రెండు సంవత్సరాల పాటు లక్షలాది మంది రైతులు ఢిల్లీలో గొప్ప పోరాటం నిర్వహించారని ఆ పోరాటానికి భయపడ్డ మోడీ కొంచెం వెనక్కి తగ్గాడని మళ్లీ ఆ చట్టాలను తెచ్చి భారత రైతాంగాన్ని నష్టపరిచేందుకు నరేంద్ర మోడీ సిద్ధమవుతున్న తరుణంలో జగ్జీత్ సింగ్ ధల్లె వాల్ అనే రైతు ఢిల్లీలో 60, 70 రోజుల నుండి అమరణ నిరాహార దీక్ష చేస్తున్నాడని. ఆ రైతు నేడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అందజేయాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో అర్హులైన వారు (లిస్టులో పేర్లు రాని వారు) వెంటనే దరఖాస్తు చేసుకోవాలని. అర్హులైన పేదలకు ఆ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పనిచేస్తున్నారని, సంక్షేమ పథకాలు అందించే విషయంలో ఎటువంటి రాజకీయాలకు చోటు లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు నిమ్మల రాంబాబు, వీసంశెట్టి విశ్వేశ్వర రావు, మన్యం వెంకన్న, జక్కరయ్య, వైయస్ గిరి, జర్పుల మోహన్ ,లావుడియా చందూలాల్, రాందాస్, వెంకటరమణ, శంకర రంగారావు, హరి, హత్తి రామ్, బానోతు రంజిత్, రవి, చెంచలపురి శ్రీను,సాయిలు శ్రీను,మేక రాంబాబు, బత్తుల గోపాలకృష్ణ,బాదావత్ శీను తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు రాక అవస్థలు పడుతున్న ఉపాధి హామీ ఉద్యోగులు

*పాల్వంచ, జనవరి 29 (ప్రజాజ్యోతి ):*



పాల్వంచ మండలం ప్రజా పరిషత్ పరిధిలో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ పథకంలోని సిబ్బంది ఏపీవో, ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్లు, క్షేత్ర సహాయకుల కు గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జీతాలు ఇప్పించాలని గౌరవ ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, ఈసీ పుల్లయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు లక్ష్మణ్, రాజేష్ క్షేత్ర సహాయకులు నాగేశ్వరరావు,శంకర్,రాములు, శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.